క్లుప్తంగా

వాహనాల తనిఖీ



మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం గ్రామంలో ఇన్‌చార్జ్ ఎస్సై సుధాకర్ గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. బోర్లగూడెం, రేగులగూడెం దేవాదుల పైప్‌లైన్ నర్సింగాపూర్ వెళ్లే ప్రధాన రహదారుల్లో వాహనాలను తనిఖీ చేశారు. వాహన పత్రాలను పరిశీలించి అనుమానితులను విచారించి వదిలేశారు. ఎస్సై వెంట సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

గణితంపై దృష్టిపెట్టాలి



చిట్యాల: విద్యార్థులు గణితశాస్త్రంపై దృష్టి పెట్టి చక్కగా చదువుకోవాలని ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ కోరారు. గురువారం మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలలో హనుమకొండ రీజినల్ సైన్స్ సెంటర్ వారి ఆధ్వర్యంలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాచరచన, ఉపన్యాస, క్విజ్, పాటల పోటీలను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. గణిత శాస్త్రంపై పట్టు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సైన్స్ సెంటర్ ఫీల్డ్ కో ఆర్డినేటర్స్ అశోక్, వివేక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు



మల్హర్: ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మల్లారం శివారులోని చిన్నఓడేల మానేరు వద్ద నిర్మిస్తున్న చెక్‌డ్యాం పనుల నిమిత్తం మానేరు నుంచి మల్లారం ఆరెవాగు వరకు సంబంధిత కాంట్రాక్టర్ మట్టి రోడ్డు వేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు తహసీల్దార్ శ్రీనివాస్ గురువారం రోడ్డును పరిశీలించారు. చెక్‌డ్యాం పనులకు ఏర్పాటు చేసిన రోడ్డుకు సంబంధిత ఇరిగేషన్ అధికారుల నుంచి ఇసుక రవాణా జరగకుండా పూర్తి బాధ్యత తమదేనని లిఖిత పూర్వకంగా లేటర్ తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ రోడ్డుగుండా పగలు, రాత్రి ఇసుక అక్రమ రవాణా నిర్వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సరిత, వీఆర్ఏలు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థి ప్రతిభ



టేకుమట్ల(రేగొండ): ఇటీవల ప్రకటించిన జేఈఈ మెయిన్స్‌లో సేషన్స్-1లో రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన నల్ల శివతేజరెడ్డి 99.3 పర్సంటేజీతో ప్రతిభ కనబరిచారు. దీంతో విద్యార్థిని గ్రామస్తులు, మండలంలోని ప్రజలు గురువారం అభినందించారు.

వనదేవతలకు భక్తుల మొక్కులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని శివాపురం కాలనీలో శ్రీ సమ్మక్క-సారలమ్మల జాతర గురువారం వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వడ్డెలు ఎర్రాల సమ్మయ్య, నర్సయ్య ఆధ్వర్యంలో మల్లాపురం గుట్టల నుంచి వనదేవతలను గద్దెకు తీసుకువచ్చారు. అనంతరం సమ్మక్క-సారలమ్మల ఊరేగింపు కార్యక్రమం మేళతాళాలు, మంగళవాద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు.

కన్నాయిగూడెం: మండలంలోని బుట్టాయిగూడెంలో నిర్వహిస్తున్న సమ్మక్క-సాలరమ్మ జాతరలో బుధవారం సారలమ్మ రాగా, గురువారం సమ్మక్కను గద్దెపైకి తీసుకువచ్చారు. మండలంలోని దట్టమైన అడవిలోని రంగురాళ్ల గుట్ట నుంచి సమ్మక్కను కుంకుమ భరిణి రూపంలో తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు. దేవర బాలలు, సునార్కని సుధాకర్, సత్యంతో పాటు ప్రధాన పూజారులు నీలమయ్య, రాజు, సంపత్, శోభన్ తల్లులను తీసుకొచ్చారు. తల్లుల రాకతో శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు.

జాతరలో భక్తులకు అన్నదానం

మంగపేట: మండలంలోని జబ్బోనిగూడెం గ్రామ శివారులోని నెమళ్లగుట్టపై నిర్వహిస్తున్న సమ్మక్క-సారలమ్మ, నాగులమ్మ జాతరకు వచ్చిన భక్తులకు కమలాపురం గ్రామానికి చెందిన వేమ రవి గురువారం అన్నదానం చేశారు. కమలాపురానికి చెందిన నల్లూరి పద్మారావు, వేమ రవి, కనుకుల రాజిరెడ్డి, నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాన్నదాన కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జాతర మూడవ రోజు పూజారి కుంట్ల నరేష్ ఆధ్వర్యంలో జోగు అడుగు కార్యక్రమాన్ని గిరిజన సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శుక్రవారం అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగియనుంది.



వెంకటాపురం(కె): వనదేవతలను గద్దె వద్దకు తీసుకొస్తున్న భక్తులు



కన్నాయిగూడెం: రంగురాళ్ల గుట్ట నుంచి సమ్మక్కను తీసుకొస్తున్న పూజారులు



మంగపేట: భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

ఆంజనేయస్వామి విగ్రహం ఊరేగింపు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఓడవాడలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా స్వామి వారి విగ్రహాన్ని భక్తులు డప్పుచప్పుళ్లు, డీజే సౌండ్స్‌తో భజనలు చేస్తుకుంటూ ఊరేగింపుగా నూతన ఆలయం వద్దకు గురువారం తీసుకెళ్లారు. ఈనెల 12న ప్రతిష్ఠాపన కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అర్చకుడు ఉదయచార్యులు తెలిపారు.గాడిచర్ల సాంబయ్య, నాగరాజు, బట్టు రమణయ్య, బట్టు తిరుపతమ్మ పాల్గొన్నారు.



ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

కంటి పరీక్షలు చేయించుకోవాలి

మొగుళ్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాల్లో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముల్కలపల్లి, వేములపల్లి గ్రామంలో ప్రాథమిక వైద్యాధికారిని నాగరాణి, నవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచ్‌లుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీడీఓ కృష్ణవేణి, సర్పంచ్‌లు చదువు అన్నారెడ్డి, మాధవిశ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీలు చదువు రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం అన్నారంలో కంటి వెలుగు శిబిరాన్ని వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ రమాదేవి, ఎంపీటీసీ దుర్గయ్య, కాళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి సుస్మిత, కంటివెలుగు ఇన్‌చార్జ్ రవిలు గురువారం ప్రారంభించారు. ఎంపీడీఓ శంకర్‌నాయక్ కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించారు. కారోబార్ మంజూర్, ఏపీఓ రమేశ్, అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి



మంగపేట: స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దేవ్‌సింగ్

ఏటూరునాగారం/మంగపేట: విద్యార్థులు పట్టుదలతో చదవాలని మాజీ మున్సిపల్ కమిషనర్(వీఆర్ఎస్) భూక్యా దేవ్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని రామన్నగూడెం, ఏటూరునాగారం పాఠశాలల్లో, మంగపేట మండలంలోని కమలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్య ఎంతో గొప్పదన్నారు. త్వరలో జరిగే వార్షిక పరీక్షల్లో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి సాధించి వారిని చదివించిన తల్లి దండ్రులు, విద్య నేర్పిన గురువులకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. ప్రతి విద్యార్థి 10/10 తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త దొంతి విజేందర్‌రెడ్డి, జెట్టి సుభాష్, సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

చిట్యాల: కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను బీజేపీ కార్యకర్తలు ప్రతీ ఇంటింటికి ప్రచారం చేస్తూ సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని జడల్‌పేట గ్రామంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి కార్యకర్తలకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. బీజేపీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నట్టేట ముంచుతుందని అన్నారు. అనంతరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన బుచ్చిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి మెర్తాల రాజేందర్ అన్నారు. గురువారం భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇచ్చంతుల విష్ణు ఆధ్వర్యంలో కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేణు, శ్రీను, కొమురయ్య, స్వామి, సంతోష్, వీరన్న పాల్గొన్నారు.



కార్యకర్తలకు కరపత్రాన్ని అందిస్తున్న కీర్తిరెడ్డి

మున్నూరు కాపు సంఘం నాయకుల హర్షం

కాటారం: మున్నూరు కాపు కులస్థుల అభివృద్ధి కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయడంతో పాటు సంక్షేమ భవనం నిర్మించాలని అసెంబ్లీలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రస్తావించడంపై మున్నూరు సంఘం మండల నాయకులు కొట్టె శ్రీశైలం, కొట్టె ప్రభాకర్, చీమల సందీప్, చీమల రాజు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో మున్నూరు కులస్థుల అభివృద్ధి కోసం శ్రీధర్‌బాబు మాత్రమే మాట్లాడారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎమ్మెల్యే అడిగిన విధంగా నిధులు కేటాయించాలని అన్నారు.

రేవంత్‌రెడ్డి మాటలు అప్రజాస్వామికం

ఏటూరునాగారం: కూల్చివేతలు, పేల్చివేతలు అంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడడం అప్రజాస్వామికమని మండల ఇన్‌చార్జ్ ముడుతపల్లి మోహన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్ అన్నారు. ములుగులో ఇటీవల నిర్వహించిన పాదయాత్రలో ప్రగతి భవనం పేల్చివేసిన ఎలాంటి ఇబ్బంది లేదని అన్నందుకు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు వలియాబీ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, నాయకులు నూతికృష్ణ, మల్లారెడ్డి, చంద్రబాబు, అల్లి శ్రీను, కొండాయి చిన్ని, ఖాజాపాషా, ధన్నపునేని కిరణ్, మహేష్, రమేష్, ఆరీఫ్, ఆనంద్, రాంబాబు, శ్రీను, నర్సయ్య, బోజారావు, కాళ్ల రామకృష్ణ, ముత్తయ్య, శ్రీనివాస్, బోడ శంకర్, ప్రశాంత్, లక్ష్మీనారాయణ, చంద్రం, విజయ్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

వెంకటాపురం(కె): టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జిల్లాలో ఇటీవల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్టు హౌస్ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అతడి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వెంకటాపురం జెడ్పీటీసీ పాయం రమణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు మాట్లాడుతూ.. ప్రగతి భవన్ కూల్చి వేయాలని అనడం బాధకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మురళి, సర్పంచ్‌లు చిడెం యామిలి, సమ్మయ్య, దామోదర్, నాగేశ్వరావు, లక్ష్మీనారాయణ, ప్రసాద్, శాంత మూర్తి తదితరులు ఉన్నారు.



ఏటూరునాగారం: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



వెంకటాపురం(కె)లో..

బూరయ్య ఆశయ సాధనకు కృషి



మాట్లాడుతున్న వెంకటేశ్వరావు

వెంకటాపురం(కె): దివంగత సీపీఎం నాయకుడు రచ్చ బూరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటేశ్వరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆలుబాక గ్రామంలో బూరయ్య సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరావు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి బూరయ్య ఎంతో కృషి చేశారని అన్నారు. గిరిజనుల, దళితుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంకా రాములు, కుమ్మరి శ్రీను, ఇర్ప శ్రీను, రాంబాబు, రత్నం ఉన్నారు.

సమయపాలన పాటించాలి

మల్హర్: పంచాయతీ సిబ్బంది సమయపాలన పాటించి, గ్రామ అభివృద్ధికి సహకరించాలని మండల పంచాయతీ అధికారి(ఎంపీఓ) విక్రమ్‌కుమార్ అన్నారు. మండలంలోని వల్లెకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య, నర్సరీ, డంపింగ్ యార్డ్, శ్మశానవాటిక, సెగ్రిగేషన్ షెడ్, ఎవెన్యూ ప్లాంటేషన్, అంగన్‌వాడీ, పశువైద్యశాల, ఆరోగ్య ఉపకేంద్రం, మంచినీటి వాటర్ ట్యాంకులను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. సిబ్బంది ఇంటింటా తిరిగి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సెగ్రిగేషన్ షెడ్‌లో వేసి ఎరువు తయారు చేయాలని సూచించారు. ఎరువును అమ్మడం ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూరుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రతో బీఆర్ఎస్‌లో గుబులు

ఏటూరునాగారం: రేవంత్‌రెడ్డి నిర్వహిస్తున్న హాథ్ సే హాథ్ జోడో పాదయాత్రతో బీఆర్ఎస్ నాయకుల్లో భయం మొదలైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాట పేదోడికి ప్రవేశం లేని ప్రగతి భవన్ ఉంటే ఏంది లేకుంటే ఏంది, ప్రజలకు ఉపయోగపడనిది పేల్చేస్తే ఏంది అనే అర్థాన్ని బీఆర్ఎస్ నాయకులు ఎడిటింగ్‌తో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల ఇన్‌చార్జ్ గుడ్లదేవేందర్, ఎల్లయ్య, లాలయ్య, సులేమాన్, శ్రీనివాస్, పోషయ్య, గౌస్, మామిడి రాంబాబు, విజయ్, హన్మంత్, ముత్తేష్, లక్ష్మయ్య, శ్రీనివాస్, దేవేందర్ పాల్గొన్నారు.

మంగపేటలో..

మంగపేట: అధికార బీఆర్ఎస్ పార్టీ నిరంకుశ పాలన, ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహరిస్తున్న తీరుపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అక్షరసత్యాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి అన్నారు. రాజుపేటలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడీల పాలనను గద్దె దించడానికి రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరిస్తున్నారన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోలేని ముఖ్యమంత్రికి రూ.వేల కోట్లతో ప్రగతి భవన్ నిర్మించుకోవడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పల్లికొండ యాదగిరి, మండల నాయకులు బాలకృష్ణ, యానయ్య, సమ్మయ్య, రామిరెడ్డి, చౌళం వెంకటేశ్వర్లు, ముఖర్జీతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: మాట్లాడుతున్న రఘు

పాఠశాలకు బెంచీల అందజేత

చిట్యాల: మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలకు జీఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టు చైర్మన్ గౌతంరెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్ గురువారం బెంచీలను అందజేశారు. సుమారు రూ.3లక్షల విలువ గల బెంచీలను అందించినట్లు ట్రస్టు నిర్వాహకుడు గౌతంరెడ్డి తెలిపారు. సర్పంచ్ పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్, కోఆప్షన్ సభ్యులు రాజ మహమ్మద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, నాయకులు తౌటం నవీన్, కొత్తూరి రాజిరెడ్డి, పుల్లూరి సతీష్, పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్ గౌడ్, చిలుమాల రమణాచారి, గుండా రవీందర్ బుర్ర రాజు మాస్ రమేష్, కటుకూరి రాజేందర్, ప్రశాంత్ రెడ్డి, ఉయ్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బెంచీలు అందజేస్తున్న గౌతంరెడ్డి

ఉపాధ్యాయుల అభ్యున్నతే పీఆర్‌టీయూ ధ్యేయం



మొగుళ్లపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న నాగరాజు



టేకుమట్ల: ఆవిర్భావ వేడుకల్లో పీఆర్‌టీయూ నాయకులు

మొగుళ్లపల్లి: ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయూ టీఎస్ ధ్యేయమని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పోలు నాగరాజు అన్నారు. మండల కేంద్రలో పీఆర్టీయూ ఆవిర్భావ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ వ్యవస్థాపకుడు సామల యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం జెండాను పోలు నాగరాజు ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 74 వేల సభ్యత్వాన్ని కలిగిన ఏకైక పెద్ద సంఘం పీఆర్‌టీయూ అన్నారు. అనంతరం ఇటీవల పదవీ వీరమణ పొందిన ఎల్లయ్యను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజయ్య, రాష్ట్ర, జిల్లా నాయకులు రమేశ్, చిలుకమారి సదానందం, చందు, తోకల వేణు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ ఆవిర్భావ వేడుకలు

టేకుమట్ల: పీఆర్‌టీయూ టీఎస్ ఆవిర్భావ వేడుకలను గురువారం మండల కేంద్రంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ హకీం, పప్పుల సునీల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండావిష్కరణ చేసి, పీఆర్‌టీయూ సంఘ వ్యవస్థాపక సభ్యుడు సామల యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సంఘాలలో అతిపెద్ద సంఘం పీఆర్‌టీయూనేనని, సమస్యల పరిష్కారంలో ప్రముఖపాత్ర పోషిస్తుందని అన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలలే లక్ష్యంతో సామల యాదగిరి తొలిసారిగా సంఘ ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. నేడు అదే సంఘం ఉమ్మడి రాష్ట్రంలోనే అతిపెద్ద సంఘంగా ఆవిర్భావించిందని అన్నారు. భవిష్యత్‌లో కూడా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మియాపురం జగన్నాథం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల సదయ్య, మండల అసోసియేట్ అధ్యక్షులు సోమిడి స్వామి, నాయకులు గౌడ సంతోష్, చేపూరి శ్రీరామరావు, రవీందర్, అనిల్, శంకరయ్య, ముత్యంరెడ్డి, మోజ్, వెంకటేశ్వర్లు, అశోక్, పంకజ, పల్లవి, అనిల్, రాము, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

కాటారం: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం అందించాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య సూచించారు. మండల కేంద్రంలోని గిరిజన గురుకుల సంక్షేమ బాలికల పాఠశాలను గురువారం ఎంపీపీ పరిశీలించారు. పాఠశాలలో సౌకర్యాలను పరిశీలించి విద్యార్థుల వివరాలను, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉత్తమ బోధనను అందించాలని వారికి ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా చూసుకోవాలని ప్రిన్సిపాల్ లలితాదేవిని ఆదేశించారు. ఎంపీపీ వెంట ఎంపీటీసీ జాడి మహేశ్వరీ ఉన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ పంతకాని సమ్మయ్య